# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం 02.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## పోతే పోనీ..జనం ప్రాణాలే కదా?

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కల్తీ దందాలపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపడం నిజంగా అభినందనీయం.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీరాయుళ్ల ఆటలను అరికట్టి కటకటాలపాలు చేసి ప్రజల ప్రాణాలకు భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి.అయితే ఈ ఊపు మూన్నాళ్ల ముచ్చట కారాదనే అభిప్రాయం సర్వత్రా ఉంది.

# అదుపులేని కల్తీ

## ప్రాణం పోవుదు గ్యారెంటీ

- కుళ్లిన మాంసం..చెడిన అల్లం
- నిన్నటి బిర్యానీ..మొన్నటి సాంబార్

ఏ హెూటల్ చూసినా ఏమున్నది అపరిశుభ్ర రాజ్యమే

రాజధాని నుంచి రామగుండం వరకూ అదే మాయ

భోజనశాలలా? అనారోగ్యశాలలా? ఆకలని తింటే..అంతే

బస్టాండ్‌లు..రైల్వేస్టేషన్లు..దేవాలయాల ప్రాంతాల్లో దారుణం

పట్టింపులేని అధికారులు..అసలు ఆహార తనిఖీల శాఖ ఉన్నదా?

రాజధాని నగరంలో కల్తీ దందాలపై రేవంత్ సర్కార్ కొరడా

మంచి ఫలితాలిస్తున్న ప్రభుత్వ నిర్ణయం..భేషంటున్న జనం

ఒక్క రాజధాని ప్రాంతంలోని జనాల ఆరోగ్యానికే భరోసానా?

మిగతా జనాలు ఏం పాపం చేసిండ్రు? వారివి ప్రాణాలు కావా?

రాష్ట్రవ్యాప్తంగా కల్తీరాయుళ్లపై ఉక్కుపాదం మోపితేనే జనం బతికేది

సీఎం రేవంత్ రెడ్డి సార్..జర చూడండి..

రాజధాని హైదరాబాద్ నగరంలో ఫ్రెచ్-ఫాస్ట్, జీహెచ్ఎంసీ అధికారులు , టాస్క్ ఫోర్స్ పోలీసులు కలిసికట్టుగా తనిఖీలు చేస్తుండటంలో అనేక కల్తీ బాగోతాలు బయట గపడుతున్నాయి.నకిలీ అల్లం ,ఉస్మానియా బిస్కెట్లు,కుళ్లిన మాంసం నిల్వల బండారాలన్నీ బయటపడుతున్నాయి.తాజాగా కుళ్లిన మాంసం నిల్వ ఉంచిన ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



11లో..



## నాటో కూటమి నుంచి వైదొలుగుతాం

### బ్రిటన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. హర్మూజ్ జలసంధిలో అడ్డంకులు తొలగించడం కోసం ఇరా న్‌తో యుద్ధానికి కలిసి రావాలని యూరప్ దేశాలకి ట్రంప్ పిలుపునిచ్చినా.. అందుకు యూరప్ కంట్రీస్ నిరాకరించాయి. తాజాగా యూకే ప్రధాని కీర్ స్టార్మర్ మాట్లా డుతూ.. అది తమ యుద్ధం కాదని, ఆ యుద్ధంలోకి తాము దిగబోమని చెప్పారు. అయితే హర్మూజ్ జలసంధి గుండా అనుమతి కోసం తగిన కార్యచరణతో ముందు కు వెళ్తామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ కీలక ప్రకటన చేశారు. నాటో కూట మి నుంచి తాము వైదొలుగుతామని ఓ పత్రి కకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపా రు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుంచి వైదొలిగే యోచనలో ఉన్నామని అన్నారు. బ్రిటన్‌కు చెందిన 'ది టెలిగ్రాఫ్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆ కూటమి ఓ కాగితపు పులి వంటిదని విమర్శించారు. ఈ విషయం రష్యాకూ తెలు సునని చెప్పారు. ఆ కూటమి మాటలకు తానెప్పుడూ ప్రభావితం కాలేదన్నారు. హర్మూజ్ జలసంధిని తెరిపించేం దుకు కలిసి రావాలని చేసిన విజ్ఞప్తిని పట్టించు కోకపోవడంతో నాటో దేశాలపై తీవ్రస్థాయిలో మండిపడుతున్న ట్రంప్.. వాళ్లు పిరికివాళ్లంటూ ఇటీవల కూడా విమర్శించారు.

## ఢిల్లీ బోణీ.. లక్నోపై ఘన విజయం

### సమీర్ అజేయ అర్ధ సెంచరీతో విజృంభణ

### రాణించిన ఎంగ్డీ,నటరాజన్



**లక్నో:** ఐపీఎల్‌లో ఢిల్లీ బోణీ కొట్టింది. బుధవారం లక్నోతో జరిగిన పోరులో ఢిల్లీ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 142 పరు గుల లక్ష్యాన్ని ఢిల్లీ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసింది. సమీర్ రిజ్వి(47 బంతుల్లో 70 నాటౌట్, 5ఫోర్లు, 4సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీతో అదరగొట్టగా, స్టబ్స్(32 బంతుల్లో 39 నాటౌట్) సాధి కారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ప్రిన్స్ యాదవ్ (2/20) రెండు వికెట్లు తీశాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో.. క్యాపిటల్స్ బౌలర్ల ధాటికి 18.4 ఓవర్లలో 141 రన్స్‌కే కుప్పకూలింది. అబ్దుల్ సమద్ (25 బంతుల్లో 36, 3 ఫోర్లు, 1 సిక్స్), మిచెల్ మార్ష్ (28 బంతుల్లో 35, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) మిన హా మిగిలినవారంతా విఫలమయ్యారు. ఢిల్లీ బౌలర్లలో ఎంగిడి (3/27), నటరాజన్ (3/29) తలా మూడు వికెట్లు పడగొట్టగా స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ (2/31) రెండు వికెట్లు తీశాడు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే.. కఠిన చర్యలు

**కేంద్రం వెల్లడి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01:**

సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టు లు పెడితే.. ఇకపై చర్యలు తీసు కునేందుకు కేంద్రం సమాయ త్తమవుతోంది. అలాంటి పోస్టు లు పెట్టే వారికి నేరుగా కేంద్రం నోటీసులు జారీ చేయనుంది. అలాగే ఆ పోస్ట్‌ను షేర్ చేసే వారిపై సైతం కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభు త్వం ఉపక్రమిస్తోంది. అందు కోసం దేశ భద్రత పేరిట కొత్త ప్రతిపాదనలను కేంద్రం తీసుకు వస్తుంది. అందుకోసం ఐటీ రూల్స్ సవరణకు కేంద్రం ఇప్పటికే సిద్ధమైంది. దాంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై సోషల్‌మీడియా ఖాతాలో ఏదైనా వ్యతిరేక పోస్టు పెడితే ఇక చట్ట పరమైన శిక్షలు తప్పవు. ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా వేదికల ద్వారా ఇకపై ఏదైనా పోస్ట్ చేస్తే, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖల నుంచి నోటీ సులు అందుకునే అవకాశం ఉంది. ఇక ఆన్‌లైన్ వేదికలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే యూజర్లు, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను సైతం న్యూస్ పబ్లిషర్లుగానే ఇకపై కేంద్రం చూడబోతున్నదన్నది స్పష్టం కానుంది.ఏమైనా అభ్యంతరకర పోస్టులు పెడితే.. నేరుగా యూ జర్లకే నోటీసులు పంపాలనే సమాలోచన కేంద్రం చేస్తోంది. ఈ మేరకు ఐటీ నిబంధనల తోపాటు 2021లో కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ సోమ వారం కేంద్రం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14వ తేదీ నాటికి అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉందని కేంద్రం స్పష్టం చేసింది.



## తెలంగాణ ఖనాకు రికార్డు కిక్కు

- 2025-26లో రూ.40,209 కోట్ల మద్యం అమ్మకాలు
- తగ్గిన బీరు సేల్స్.. పెరిగిన లిక్కర్ ఘాటు
- డిసెంబరులో అత్యధికంగా రూ.5,051 కోట్ల విక్రయాలు

రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ ఆదాయం 2025-26 సంవత్సరంలో రూ.40,209 కోట్లకు పెరిగింది. తెలంగాణ ఏర్పడిన అనంతరం తొలిసారిగా రూ. 40 వేల కోట్ల ఆదాయా నికి చేరుకోవడం రికార్డుగా చెప్పుకోవచ్చు. 2018-19 అర్థిక సంవత్సరంలో ఎక్సైజ్‌శాఖకు రూ.20,859 కోట్ల ఆదాయం వచ్చింది.



10లో..

# రెండు దశల్లో జనగణన

**జనగణన 2027 పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం జనగణన 2027 పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జనగణన 2027 రెండు దశలలో జరుగుతుందని,ప్రస్తుత సంవత్సరం హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం మే 10 నుంచి ప్రారంభం అవుతుందని,ప్రతి ఇంటికి సంబంధించి 35 ప్రశ్నల వివరాలు నెల రోజుల వ్యవధిలో సేకరించాలని కలెక్టర్ తెలిపారు.ఫిబ్రవరి 2027లో హౌస్ లిస్టింగ్ ప్రకారం జనాభా వివరాల సేకరణ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి 300 ఇండ్లు/800 జనాభా ఒక బ్లాక్‌గా (హెచ్.ఎల్.బీ) నిర్దేశించి జనాభా లెక్కల చేసేందుకు బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఫీల్డ్ సర్వే సమయంలో మనం వేసుకునే అంచనా కంటే ఎక్కువ ఇండ్లు ఉండే అవకాశం ఉన్నందున 15 శాతం అధికంగా ఎన్యుమరేటర్లు నియామకం చేపట్టాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో హెచ్.ఎల్.బీ లు మరింత పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం,మున్సిపల్ వార్డుల వారీగా ఏర్పాటు చేయనున్న హెచ్.ఎల్.బీ. పేపర్ మీద రిపోర్ట్ సిద్దం చేసుకొని ఆన్ లైన్ నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి హెచ్.ఎల్.బీ పరిధిలో ఉన్న ఇండ్లు, ఆలయాలు, ప్రార్థనా మందిరాలు,ఆట స్థలాలు, ఆసుపత్రులు ఏం ఉన్నాయో సరిగ్గా ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.హెచ్.ఎల్.బీ ప్రక్రియ ఎంత పకడ్బందీగా చేసుకోగలిగితే రాబోయే 1.5 సంవత్సరాల కాలం పాటు జనాభా లెక్కల కార్యక్రమం అంత ప్రశాంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. హెచ్.ఎల్.బీ విభజన రాబోయే 10 రోజులలో తహసిల్దారులు స్థానిక పంచాయతీ కార్యదర్శి మున్సిపల్ కమిషనర్లు సహకారంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 200 నుంచి 300 ఇండ్లు ఉన్న చిన్న చిన్న గ్రామ పంచాయతీలు, వార్డుల హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ సూచించారు.ఏప్రిల్ 15 లోపు తుది హెచ్.ఎల్.బీ నిర్దారణ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ సమయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు.జనగణన 2027 కార్యక్రమం చాలా ముఖ్యమైన అంశమని,దీనిని ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.హౌస్ లిస్టింగ్ నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 1400 ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని అంచనా వేశామని,ప్రతి



గ్రామం మున్సిపాలిటీ పరిధిలో ఎంతమంది ఎన్యుమరేటర్ అవసరం ఉన్నారో వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డిఓ లు బి. గంగయ్య, సురేష్, ఎంపీడీ వోలు, తహసిల్దారులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**ఆర్.జి-త్రీ జి.యం**

**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలం ఓసిపి 2 సమిష్టి కృషితోనే ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియా ఓ.సి.పి-2 ఉపరితల గని నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని సాధించినందుకు గాను బుధవారం ఓ.సి.పి-2 ఉపరితల గని లో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు,ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం ఓ.సి.పి-2 ఉపరితల గనికి నిర్దేశించిన 30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 29.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సమిష్టి కృషితో సాధించినందుకు సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.అలాగే 29.34 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసి రికార్డు సాధించినందుకు అభినందించారు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో,భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని,యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని, యంత్రాలకు చిన్న, చిన్న మరమ్మతులు ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసి అందుబాటులో ఉండేవిధంగా చూడాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవా లని,అలాగే 2026-27 ఆర్థిక సంవ త్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు.అనం తరం మూడు షిఫ్ట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రము,



బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో గుర్తింపు ప్రాతి నిధ్య సంఘాల నాయకులు యం.రామ చంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్,ఇంచార్జ్ ఎస్వోటు జిఎం బి.వి.సత్య నారాయ ణ,ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఇంచార్జ్ మేనేజర్ సంపత్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వి.సునీల్ ప్రసాద్,ఐఎన్టీయూసి ఫిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్, ఎఐటియుసి పిట్ సెక్రటరీ మండ సురేష్, అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



**ఇల్లంద హరిహర క్షేత్రంలో వైభవంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు**

**వాస్తవం : వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద ఆకేరు ఒడ్డున వెలసిన హరిహర క్షేత్రం అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది. అయ్యప్పస్వామి జన్మదినోత్సవాన్ని పురస్క రించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

**ఆధ్యాత్మిక శోభతో పులకించిన క్షేత్రం...**

స్వామివారి జన్మదినం సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం అయ్యప్ప స్వామికి గణపతి హోమం, అభిషేకాలు, విశేష అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హరిహర క్షేత్రానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు మణికంఠుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి,మాజీ ఉపసర్పంచ్ నాంపెల్లి యాకయ్య, అడుప రాజు, సలెందర్ రెడ్డి జోగుల సంపత్,సట్ల అనిల్ గౌడ్,మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**వాస్తవం: శేర్లింగంపల్లి:**

మియాపూర్ ఆటో స్టాండ్ వద్ద షీ టీం ఎస్సై వెంకట్ రెడ్డి అండ్ టీం సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.మియాపూర్ ఎక్స్ రోడ్ఆటో స్టాండ్ వద్ద కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో ఆటో డ్రైవర్ ల కు సైబర్ క్రైమ్ , కొత్త బీఎన్ఎస్ సెక్షన్‌లు, యాంటీ డ్రగ్స్, షీ టీమ్ ఏమిటి, అది ఎలా పని చేస్తుంది.వారికి ఎలా ఉపయోగపడుతుంది, బాలల వేధింపులు, బాల్య వివాహాలు, చైల్డ్ హెల్ప్‌లైన్ నెం.1098, భరోసా, సైబర్ నేరాల కేంద్రం 1930, మహిళల అక్రమ రవాణా, సోషల్ మీడియా, డయల్ 100, హాకీ యాప్, తెలియని వ్యక్తుల కోసం భద్రతా జాగ్రత్తలు, పిల్లలు మరియు మొత్తం కుటుంబంపై తల్లిదండ్రుల బాధ్యత, ట్రాఫిక్ నియమాలు, క్యూఆర్ కోడ్ , గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మరియు ఐపీఎల్ బెట్టింగ్‌లపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్‌లలో, గుర్తుతెలి యని మెసేజ్లను ఓపెన్ చేయరాదని మొబైల్ యూస్ చేసే పిల్లలను క్రమం తప్పకుండా వారికి అవగాహన తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై వెంకట్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్ చారి, రవీందర్, నర్సింగరావు, రత్న లీల, సంధ్యారాణి పాల్గొన్నారు.




మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్టుల సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# పారిశుధ్య పనులు, నీటి సరఫరా పకడ్బందీగా చేయాలి

### వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ మెరుగైన సేవలు అందించాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### పన్నులు 100 శాతం వసూలు చేయించాలి

### వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరు





**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులకు అభినందనలు తెలియజేశారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ మొత్తం బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవానాలు అన్ని వినియోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్క్‌లు, వైకుంఠ ధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్సు యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,తహసీల్దార్ జయంత్ కుమార్, వార్డ్ సభ్యులు, పాల్గొన్నారు.

## నూతన ఆర్థిక సంవత్సరం పూజా కార్యక్రమాలు నిర్వహించిన జీఎంలు



**వాస్తవం : రామగిరి**

2026-27 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఏప్రిల్ 1 బుధవారం నాడు జి.యం.కార్యాలయంలోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా,సంస్థ లాభాల బాటలో పయనించాలని,ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఎస్వోటు జిఎంలు బండి సత్య నారాయణ,బి.వి.సత్య నారాయణ,ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ ,విభాగాధిపతులు రాజారెడ్డి,బి.టి.మురళీ కృష్ణ, ఐలయ్య,సుదర్శనం,ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న దేవస్థానంలో నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకారం



### శ్రీ భీమేశ్వర స్వామి దర్శనం

**వాస్తవం : వేములవాడ**

దక్షిణ కాశిగా పేరుగాంచిన సుప్రసిద్ధి వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం నూతన డీఈ భాస్కర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.శ్రీ భీమేశ్వర స్వామి పి భాస్కర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు సమర్పించారు. స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం ఏప్రిల్ 1 వ తేది నుండి 30 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ప్రకటించారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దిదంగా డిజె వినియోగించారాదని జిల్లా ఎస్పీ తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## యాసంగి వరి పంట కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వాస్తవం : బీర్కూరు**

బీర్కూర్ మండల్ కిష్టాపూర్ గ్రామంలో యాసంగి వరి పంట కొనుగోలు కేంద్రం ఐకెపి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ వ శీ విట్టల్, సర్పంచ్ మానేవ్వా గాంగొండ, ఉపసర్పంచ్ అట్కరి కృష్ణ, వార్డు సభ్యులు ఐకెపి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ టిఎ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం



**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో బుధవారం చలివేంద్రం ప్రారంభించారు.జిల్లా నుంచి వివిధ మండలాల ప్రజలు జిల్లా రవాణాకార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే వాహనదారులకు దాహం తీర్చడానికై త్రాగునీరు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సహాయక మోటార్ వాహనముల తనిఖీ అధికారి పృథ్వి రాజ్ వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కల్పన జూనియర్ అసిస్టెంట్ శ్రావణి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.10,72,000కు కళ్ళకల్ తై బజార్ కైవసం

## చీర్ల ఇంద్రసేన యాదవ్

వాస్తవం : మనోహరాబాద్

కళ్ళకల్ గ్రామ తై బజార్ ను వేలం పాటలో పది లక్షల 72 వేల రూపాయలకు చీర్ల ఇంద్రసేన యాదవ్ కైవసం చేసుకున్నారు.మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో బుధవారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను తై బజార్ బహిరంగ వేలం పాట కార్యక్రమాన్ని సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది,పాలకవర్గ సభ్యులతో కలిసి నిర్వహించారు.గ్రామానికి చెందిన పదిమందికి పైగా వ్యక్తులు వేలం పాటలో పాల్గొనేందుకు ఒక్కొక్కరు 10.వేల రూపాయల చొప్పున డిపాజిట్ చెల్లించారు.పంచాయతీ కార్యదర్శి ప్రియాంక లక్ష రూపాయలతో వేలం ప్రారంభించగా,గ్రామస్తులు వేలం పాటలో పోటీపడి మరి వేలం పాడారు.తై బజార్ దక్కించుకునేందుకు నువ్వా నేనా అన్నట్లుగా వేలం కొనసాగింది.చివరగా చీర్ల ఇంద్రసేన యాదవ్,బొల్లాబోయిన మధు యాదవ్ ల మధ్య పోటాపోటీ జరగగా ఇందులో అత్యధికంగా చీర్ల ఇంద్రసేన యాదవ్ పది లక్షల 72 వేలకు పాట పాడి వేలమును కైవసం చేసుకున్నాడు.అనంతరం ఇంద్రసేన యాదవ్ కు సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది,నాయకులు,గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో ఆది శ్రీనివాస్



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,భక్తులు పాల్గొన్నారు.

# పాదయాత్రగా వెళుతున్న హనుమాన్ భక్తులకు పండ్ల పంపిణీ

## అన్నార్తులకు అన్నదానంతో పాటు స్వీటు, అరటిపండ్ల పంపిణీ

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1807 రోజుగా బుధవారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన పండ్లు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కొండగట్టు పాదయాత్రగా వెళుతున్న హనుమాన్ దీక్షకారులకు పండ్లు పంపిణీ చేశారు.అన్న దాతలుగా చిరంజీవి మరింగంటి ఆచార్య ప్రద్యుమ్న పుట్టినరోజు సందర్భంగా అమ్మ నాన్న మరింగంటి గిరిధరాచార్య- మాధవి దంపతులు, కీర్తిశేషులు పారువెళ్ల లక్ష్మి జ్ఞాపకార్థం వీరికుమారుడు కోడలు సంతోష్ కుమార్- అశ్విని దంపతులు, శాశ్వతదాతల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ వెల్లడించారు.మీయొక్క పుట్టిన రోజు, పెళ్ళిరోజు, ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, 92469 39388 నంబర్ కు సంప్రదించాలని, ట్రస్ట్ నిర్వాహకులు మధు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పసుల శ్రీనివాస్, మఠం శివ కుమార్ పాల్గొన్నారు.



# ఖాళీ స్థలాన్ని నిరుపేదలకు కేటాయించాలి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 51 ఎస్సీ కాలనీ లో గల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు కేటాయించాలని బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ మాదిగ కులస్తులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...స్వంతింటి స్థలం లేక ఇల్లు నిర్మాణం చేపట్టుకునే నిరుపేదలకు భూమిని కేటాయించాలని ఎస్సీ మాదిగ కులస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ సంఘ అధ్యక్షులు లింగంపల్లి అర్జున్, సురేష్ శంకర్, దేవయ్య, రాజేందర్, బాబు, నర్సయ్య, లక్ష్మీరాజం, రాజేందర్, శ్రీనివాస్, అశోక్, కుల సంఘ పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా పోలీస్ సేవలు

## ఎల్లారెడ్డిపేటలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. బుధవారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి, నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం లేకుండా స్పందించాలని సూచించారు.శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి: డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ, సంఘటనా స్థలానికి వేగంగా చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలని పేర్కొన్నారు.ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు: పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. పదిర వద్ద ఉన్న ఇసుక రీచ్‌ను తనిఖీ చేసి, తవ్వకాలు, రవాణా అనుమతులు, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. అక్రమ రవాణా లేదా నిల్వలు ఉన్నట్లయితే కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని పేర్కొంటూ, గ్రామాలు, వ్యాపార ప్రాంతాల్లో వాటి ఏర్పాటుకు ప్రజలను చైతన్యపరచాలని అధికారులకు సూచించారు.



# చేతికి వచ్చిన పంట బూడిద పాలు



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ చందా మండలం మునిపల్లి గ్రామంలో చేతికొచ్చిన మొక్కజొన్న పంట కాలి బూడిదయింది వివరాలలోకి వెళితే అయిండ్ల లావణ్య రైతు తోటలో సోమవారం రోజున మధ్యాహ్నం సమయంలో తోటలో ఉన్న విద్యుత్ తీగలతో నిప్పు చెలరేగి మొక్కజొన్న పంటకు నిప్పంటుకొని మొత్తం మొక్కజొన్న పంట ఖాళీ బూడిదయింది రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది సుమారుగా ఎకరం మొక్కజొన్న కాలిపోయింది పంట చేతికొచ్చి కోసినంక మెదలతో ఉన్న మొక్కజొన్న పంటమీద నిప్పు అంటుకొని దాదాపు ఎకరం నిప్పంటుకొని కాలిపోవడం వలన రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని సంబంధిత అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని రైతు ఆవే ఆవేదన వ్యక్తం చేశారు.

# 60 ఏళ్లుగా సాగు...నేటికీ దక్కని హక్కు

### రేకొండ రైతుల ఆవేదన
### ప్రజాదర్బార్‌లో బాధిత రైతుల విన్నపం

వాస్తవం : చిగురుమామిడి

రేకొండ గ్రామానికి చెందిన సుమారు 120 ఎకరాల భూములను రికార్డుల్లో సీలింగ్ భూములుగా చూపించడంపై ఆ భూమి సాగు చేస్తున్న రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన రైతుల భూ సమస్యను రెవెన్యూ అధికారులు పరిష్కరించి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ప్రజాదర్బార్ లో అధికారులకు వినతి పత్రం సమర్పించారు.రేకొండ గ్రామ పరిధిలోని సుమారు 120 ఎకరాల భూమిని పూర్వపు పట్టాదారులైన వెలిమల రాంగోపాల్ రావు,వెలిమల మదన్ మోహన్ రావు కుటుంబ సభ్యుల నుంచి సుమారు 60 సంవత్సరాల క్రితం నిరుపేద సన్నకారు రైతులు కొనుగోలు చేశారు.కోర్టు డిక్రీలు, రిజిస్ట్రేషన్లు,సాదాబైనామాల ఆధారంగా కొనుగోలు చేసి ఆరు



దశాబ్దాలుగా సాగు చేస్తున్నప్పటికీ,ప్రభుత్వ రికార్డుల్లో పొరపాటున సీలింగ్ భూములుగా నమోదు కావడంతో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కొన్నేళ్లుగా గ్రామ రైతులు ఆందోళన చెందుతున్నారు.తమకు పట్టాదారు హక్కులు లేకపోవడంతో రైతు బీమా,సబ్సిడీలు,బ్యాంకు రుణాలు వంటి ప్రభుత్వ ప్రయోజనాలు అందక ఆర్థికంగా కుంగిపోతున్నామని, నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన రక్షణ లేక సాగు చేస్తున్న భూములలో భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు.రికార్డుల్లో ఉన్న పొరపాటును సంబంధిత అధికారులు తక్షణమే పునర్విచారణ చేసి సరిదిద్దాలని సాగులో ఉన్న అసలైన పేద రైతులకు వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల సమస్యను సావధానంగా విన్న మంత్రి పొన్నం ప్రభాకర్,తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించారు. 60 ఏళ్లుగా సాగులో ఉన్న పేద రైతులకు అన్యాయం జరగనివ్వమని,ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పరపాటి వెంకటరెడ్డి,రాగుల మాధవ రెడ్డి,గడ్డం కొమరయ్య,పిట్టల శ్రీనివాస్,ఎండి ఫిరోజ్ ఖాన్,మిర్యాల కనకా రెడ్డి,మామిడి వెంకటయ్య,మామిడి చంద్రయ్య,మామిడి భీమయ్య,అందె సతీష్,బావు సుధాకర్,అరిగెల ప్రభాకర్,వంగ అనిల్, అరిగెల రాజేందర్,గంగ ఆది రెడ్డి, మల్క బీరయ్య,అప్పల మల్లయ్య,పిక్కల శ్రీనివాస్,చంచల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు చర్యలు

### జనాల రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
### ఉపాధిహామీ పనులు, వరి కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగు నీటి వసతి ఏర్పాటు చేయాలి
### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ, అగ్ని మాపక శాఖ, అటవీ శాఖ, కార్మిక శాఖ, వ్యవసాయ శాఖ వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం సమీక్ష నిర్వహించారు.వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ లను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....ఈ వేసవి కాలంలో వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆశా కార్యకర్త నుంచి



జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే ముందస్తుగానే చేయించాలని ఆదేశించారు. మున్సిపల్, తహసీల్ కార్యాలయాలు, బస్టాండ్లు, జనాల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజే యాలన్నారు. ఉపాధిహామీ పనులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ పాకెట్లు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అటవీ ప్రాంతాల్లో మంటలు వ్యాపించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. మూగ జీవాల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాల్లో నీటి తొట్ల నిర్వహణ పక్కాగా ఉండేలా చూడాలని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలపై పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాటి సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈసమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓ లు వెంకటేశ్వర్లు, రాధాభాయి, వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీఆర్ డీఓ గీత, మిషన్ భగీరథ అధికారులు అన్వర్, సుమలత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, కార్మిక శాఖ అధికారి నజీర్, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, పశు సంవర్ధక శాఖా అధికారి రవీందర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా రవాణాశాఖా అధికారి లక్ష్మణ్ కుమార్, పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల బకాయిలకై మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయింపు!

### విధులు బహిష్కరించిన మున్సిపల్ కార్మికులు
### ఈఎస్ఐ పీఎఫ్ అమలు సమాన వేతనం డిమాండ్
### కార్మికుల కుటుంబాలు తీవ్ర మనోవేదన
### 15 రోజుల్లో చెల్లింపు చైర్మన్ హామీతో విరమణ

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ఆరు నెలలుగా జీతాలు రాక కార్మికుల కుటుంబాలు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నాయి.. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలి అని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయింపు నిర్వహించారు. బకాయి వేతనాల విడుదల, కార్మికులందరికీ ఈఎస్ఐ పీఎఫ్ అమలు, సమాన పనికి సమాన






వేతనం చెల్లించాలని గట్టిగా డిమాండ్ చేశారు. గత, ప్రస్తుత మున్సిపల్ కమిషనర్లకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని మండిపడ్డారు. ధరలు పెరిగిన నేపథ్యంలో జీతాలు లేక కార్మికుల కుటుంబాలు రోజువారీ అవసరాలకు కూడా నోచుకోలేని దుస్థితిలో ఉన్నాయని, కార్మికుల పట్ల వివక్ష కొనసాగుతుందని తీవ్రంగా ఆరోపించారు. ఆందోళన తీవ్రతను గమనించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు స్వయంగా కార్మికుల వద్దకు వచ్చి 15 రోజుల్లో బకాయి జీతాలన్నీ అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు. కార్మికుల పోరాటానికి కాంగ్రెస్ నాయకులు సమీర్, గుంటుక శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సంగపురం యాదగిరి, సురేందర్, శ్రీనివాస్, మల్లయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# ప్రధాన రోడ్డు ఇరువైపుల కొమ్మలు తొలగించండి



## పొంచి ఉన్న ప్రమాదాలు

వాస్తవం : చందుర్తి

వేములవాడ– కోరుట్ల ప్రధాన రహదారిలోని చందుర్తి మండల కేంద్రం నుండి మల్యాల, లింగంపేట గ్రామాలనుండి రుద్రంగి వరకు వెళ్లే రోడ్డుకు ఇరువైపుల చెట్ల కొమ్మలు పెరగడంతో భారీ వాహనాలు, ద్విచక్ర వాహలతో వచ్చే పోయే వారికి ఇబ్బందులతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనాల చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులదచెట్ల కొమ్మలు కమ్ముకుపోవడంతో వచ్చిపోయే వాహన చోదకులు ఎదురుగా వచ్చే,పోయో వాహనాన్ని చూడలేని పరిస్థితి నెలకొంది. ఆకస్మాత్తుగా ఎదురు వాహనం వచ్చేసరికి ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇలాంటి స్థలాల్లో గతంలో పలుమార్లు ప్రమాదాలు జరిగాయి. చందుర్తి మండలంలో ప్రధాన రహదారిలో ఇలాంటి పరిస్థితులు అనేక ఉన్నాయి. ప్రమాదల నివారణకు చర్యలు చేపట్టి చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు భద్రత, అరైవ్... అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేలా పొంచి ఉన్న ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యానికి కుట్ర

**ఈ స్కీమును ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పటమేమిటి?**
**సెస్ నిధులు దుర్వినియోగం అవుతున్నా.. పట్టించుకోరా**
**జీవో నెంబర్ 12 ను సవరించాలి**
**సీఎల్పీ హెల్త్ టెస్టులు రద్దు చేయాలి**
**గడువు దాటిన లక్షలాది కార్డులను టెన్యువల్ చేయాలి**
**సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలి**
**సిఐటీయు నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్**



వాస్తవం : బూర్గంపాడు

కార్మికుడి కష్టంతో పెద్దపెద్ద భవనాలు నిర్మాణమవుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సీఎం, మంత్రుల క్యాబిన్ల వరకు అన్నీ వారి స్వేదంతోనే తయారవుతున్నాయి. మెట్రో నిర్మాణం నుంచి కార్మికశాఖ ఉన్నతాధికారులు కూర్చునే భవంతులన్నీ.. కార్మికుల రెక్కల కష్టంతో నిర్మితమైనవే.. అలాంటి కష్టజీవుల పట్ల ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం తగునా?' అంటూ సిఐటియు నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రశ్నించారు.భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించరాదని, జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలను అందించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల జనరల్ బాడీ బుధవారం జరిగింది. తోట మల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కష్టంతో పెద్ద పెద్ద భవనాలు ప్రాజెక్టులు ప్రజాప్రతినిధులు నివసించే క్వార్టర్స్ క్యాంప్ కార్యాలయాలు అన్నీ కూడా కార్మికుల శ్రమటను చిందిస్తేనే అన్ని హంగులతో అనుభవిస్తున్నారని కానీ భవన నిర్మాణ కార్మికుల పోరాటాలతో సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని అని అన్నారు. సి ఎస్ పి హెల్త్ టెస్ట్ పేరుతో వందల కోట్ల రూపాయలు ప్రైవేట్ కంపెనీలకు బిల్లులు చెల్లిస్తూ కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సంవత్సరాల తరబడి పెండింగ్లో పెడుతున్నారని అన్నారు. లక్షలాదిమంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో కూడపెట్టిన సంపదను కార్మికుల సంక్షేమానికి కాకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోసిపెడుతుంటే భవన నిర్మాణ కార్మికులు చూస్తూ ఊరుకోరని అని అన్నారు. గడువు దాటిన లక్షలాదికార్డులను రెన్యువల్ చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడని సీఎస్పీ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని,సహజ మరణానికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగా కార్మిక నాయకులు వరుసు పండు రమణయ్య జైనుల్ హనుమాన్ వీరయ్య స్వామి ప్రేమ్చంద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**మహనీయుల బాటలో ప్రయాణించాలి**
**జాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ర్యాలీకి పిలుపు**
**జయంతోత్సవాల కమిటీ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్**
**వైస్ చైర్మన్ మైస రాములు**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

మహనీయులైన జాగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతి రావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జయంతోత్సవాల కమిటీ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మైస రాములు పిలుపునిస్తూ గజ్వేల్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కులు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, విద్యే సమాజ అభివృద్ధికి ఏకైక మార్గమని చూపిన మహనీయుల బాటలో నడవాలి. వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ నెల 5వ తేదీన జాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గజ్వేల్లోని కోతమైసమ్మ గుడి వద్ద నుంచి తూప్రాన్ రోడ్లో ఉన్న బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నాం. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాంప్లెక్స్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు అటుకురి రాములు, ప్రధాన కార్యదర్శి మస్కూరి కిష్టయ్య, మన్నే కృష్ణ, పంబాల సత్యనారాయణ, మైస స్వామి, జయంతి నిర్వాహకులు పొన్నాల కుమార్, చిప్పల యాదగిరి, నిరుడు స్వామి, బండారు దేవేందర్, భైరము శివకుమార్, గల్లెంక శ్రీనివాస్, ఉబ్బని అంజనేయులు, మైసా యాదగిరి, నరేష్ కృష్ణ, సొక్కము సురేష్, పాములపర్తి స్వామి, మైసా విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఫూల్స్ డే కాదు కూల్ డే జరుపుకుందాం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం పిల్లలతో చెట్లు నాటిస్తు ఎప్రిల్ కూల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ ....ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1న ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ ఫూల్ జరుపుకుంటారని, ఈ సందర్భభంగా ప్రజల్లో నవ్వులు పంచుతు సరదాగా గడిపే రోజుగా ఈ రోజును గుర్తిస్తున్నారని,ఈ రోజు స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య సరదా జోకులు, చిన్నపాటి మోసాలు చేసి నవ్వులు పంచుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందని అన్నారు.ఉపాధ్యాయులు,విద్యార్థులు, యువత సరదా ఆటలు, వినోద కార్యక్రమాలలో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ రోజు సరదా కోసం మాత్రమే జరుపుకోవాల్సిందని, ఎవరికి నష్టం కలిగించే విధంగా లేదా అపార్థాలకు దారి తీసే విధంగా ప్రవర్తించకూడదని అన్నారు. పరస్పర గౌరవం, బాధ్యతతో వ్యవహరించడం ద్వారా ఈ రోజును సంతోషంగా జరుపుకోవాలని దీనికన్నా ముఖ్యమైన ఫూల్స్ డే కి బదులు విరివిగా చెట్లను నాటి కూల్స్ డే జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, ఎగోళం మాదవి. యాస నవ్య, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రయాణికులు పరిశుభ్రత పాటించడం అనివార్యం

## బస్ స్టేషన్ మేనేజర్ హరినాయక్



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ బస్టాండ్ కు వచ్చి వెళ్లే ప్రయాణికులు పరిశుభ్రత పాటించడం అనివార్యమని స్టేషన్ మేనేజర్ లకావత్ హరి నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం 99 రోజుల ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న నాయక్ ఆదేశాల మేరకు బస్టాండ్ లో పరిసరాల్లో చెత్తను తొలగించడం బాత్ రూమ్ లను శుభ్రం చేయడం వంటి పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ మేనేజర్ మాట్లాడుతూ... ప్రయాణికులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. చెత్త వేయడానికి బస్టాండ్ లో ప్రత్యేక డస్ట్ బిన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా బస్టాండ్ లో గార్డెన్ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల దాహాన్ని తీరుస్తున్న ఏరియా జీఎం



### మండే ఎండలో చల్ల చల్లని మజ్జిగ పంచి దాతృత్వాన్ని చాటిన పెద్ద సారు కే.కే.ఓ.సీపీ కార్మికులకు మజ్జిగ పంపిణీ ప్రారంభించిన మందమర్రి జీ.ఎం రాధాకృష్ణ

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి ప్రాంతంలోని సింగరేణి ఏరియాలో దినదినం పెరుగుతున్న ఎండల దృష్ట్యా కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, మందమర్రి ఏరియాలోని కేకే-ఓసీపీ ప్రాజెక్టులో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో.. ఆయన స్వయంగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.చారిత్రాత్మక రికార్డు: ఒక్కరోజే 10,909 టన్నుల బొగ్గు రవాణా ఈ సందర్భంగా.. జీ.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ.. కేకే-ఓసీపీ సాధించిన అద్భుతమైన విజయాలను కొనియాడారు.రికార్డు స్థాయి డిస్పాచ్: గత మార్చి 31, 2026 నాడు కేకే-ఓసీపీ ఏకంగా.. 10,909.44 టన్నుల బొగ్గును రవాణా( డిస్పాచ్) చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. అలాగే.. మార్చి 2026లో సాధించిన 2,30,464 టన్నుల అత్యధిక నెలవారీ డిస్పాచ్ మరో ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు.ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి ఇదే అత్యధిక ఒక్కరోజు డిస్పాచ్‌గా నమోదు కావడం విశేషమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మందమర్రి ఏరియా మొత్తం ఉత్పత్తి పురోగతిలో.. కేకే - ఓసీపీ కీలక పాత్ర పోషిస్తోందని, ఇక్కడి పనితీరు సంస్థ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మార్చి నెలలో సాధించిన ఈ భారీ విజయం కేవలం ఉద్యోగుల క్రమశిక్షణ, నిబద్ధత ,సమిష్టి కృషి వల్లే సాధ్యమైంది. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరిన్ని లక్ష్యాలను చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో... జీ.ఎం తో పాటు ఎం. మల్లయ్య (ప్రాజెక్ట్ ఆఫీసర్) ఎన్. వెంకటవంశీధర్ (ప్రాజెక్ట్ ఇంజనీర్), ఎస్. రమేష్ (సీఎంఓఏఐ మందమర్రి అధ్యక్షుడు), రాజేష్ కుమార్ యాదవ్ (ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ),కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

# పొద్దుతిరుగుడు ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు



### రజన సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మార్క్ ఫెడ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్ష

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

పొద్దుతిరుగుడు ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని మార్క్ ఫెడ్ అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పొద్దుతిరుగుడు పంట కొనుగోలుపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మార్క్ ఫెడ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...జిల్లాలో పొద్దుతిరుగుడు పంట 1,700 ఎకరాల్లో సాగు చేశారని వెల్లడించారు. ఈ పంట కొనుగోలుకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. కొనుగోలు కోసం కావాల్సిన సామాగ్రి, వేయింగ్ యంత్రాలు అన్ని ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్వింటాల్ పొద్దుతిరుగుడు ధాన్యం కం రూ.7721 మద్దతు ధర ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రైతులు దీర్ఘ కాలం పాటు ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. దీంతో అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని తెలిపారు. సన్న వడ్లు పండించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మద్దతు ధర, బోనస్ ఇతర లాభాలను రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మార్క్ ఫెడ్ డీఏం హబీబ్, సహకార శాఖ అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను @ 5% రాయితీ




### డిసి సమ్మయ్య

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27 కు గానూ 5 శాతం రాయితీతో ఆస్తి పన్ను చెల్లించవచ్చని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య తెలిపారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన వివరాలను తెలుపుతూ... 2025-26లో ఆస్తి పన్ను 44.26 కోట్ల రూపాయలు వసూలు అయ్యాయి. గతంలో 2024-25 సంవత్సరంలో 40.14 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం 4.12 కోట్ల (సుమారు 10%) పెరుగుదల నమోదు అయింది. అంతేకాకుండా గత నెల 31వ తేదీన ఒక్క రోజులోనే 3.54 కోట్ల ఆస్తి పన్ను రావడం విశేషం. ఆస్తి పన్ను చెల్లించిన అత్తాపూర్ సర్కిల్ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆస్తిపన్ను చెల్లింపుకు ప్రజలను చైతన్య పరుస్తూ సహకరించిన ఏఎంసీలు, టిఐలు, బీసీలు ఇతర సిబ్బందిని డిసి అభినందించారు.

# వేసవిలో విద్యుత్ సరఫరాపై కార్యాచరణ



### టిజి ఎన్ పి డి సి ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి సమీక్ష

వాస్తవం: సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్న విద్యుత్ సేవలపై టిజి ఎన్ పి డి సిఎల్ సి ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి బుధవారం విద్యుత్ సహకార సంస్థ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు . ఈ సమీక్షా సమావేశంలో వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ... వేసవి కార్యాచరణ లో భాగంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఏప్రిల్ , మే నెలలకు పూర్తిగా సమాయత్తం కావాలని ఆదేశించారు.ఓవర్ లోడ్ ఉన్న 11 కెవి ఫీడర్ లు, ట్రాన్స్ ఫార్మర్ ల సామర్థ్యం పెంచాలని,ఒకే బ్రేకర్ పై ఉన్న రెండు ఫీడర్ లను అదనపు బ్రేకర్ లు ఏర్పాటు చేసి విద్యుత్ అంతరాలు తగ్గించాలని అన్నారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా లైన్స్, ట్రాన్స్ ఫార్మర్ లమెయింటెనెన్స్ చేయాలని, కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉంచామని తెలిపారు.వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలని పేర్కొన్నారు . ఇప్పటివరకు 2491 సర్వీసులు పెండింగ్ ఉన్నయాని వీటిని రాబోయే మూడు నెలల్లో నెల వారీగా టార్గెట్ అనుగుణంగా యుద్ధప్రాతిపదికన మంజూరు చేయాలని అన్నారు.తెలంగాణ మొత్తం అమలవుతున్న యూనిఫామ్ సర్వీస్ లైన్ చార్జెస్ ఎల్తిలో 1 కిలో మీటరులోపు గల వ్యవసాయ వినియోగదారులకు, గృహ వినియోగదారులకు, పరిశ్రమల వినియోగదారులకు మేలు చేకూరే విధంగా తీసుకువచ్చిన రెగ్యులేషన్ సెస్ పరిధిలో కూడా అమలు చేయాలని ప్రకటించారు. ఈ యూనిఫామ్ సర్వీస్ లైన్ ఛార్జ్ లతో రైతులకు మరింత మేలు జరుగుతుందని వివరించారు.వ్యవసాయ వినియోగదారులకు ఈ విధానం మరింత ప్రయోజనకరంగా ఉండి, 1 కిలోవాట్‌కు కేవలం రూ.1000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కొత్త విధానం ద్వారా విద్యుత్ కనెక్షన్ పొందడం మరింత సులభం, వేగవంతం, పారదర్శకంగా మారిందని తెలిపారు.విద్యుత్ భద్రతకు పెద్దపీట వేస్తు వారి భద్రతకు భరోసా కల్పించే ఎన్ పి డి సి ఎల్ లో అమలవుతున్న కోటి రూపాయల ప్రమాద బీమా సెస్ ఉద్యోగులకు కూడా కల్పిస్తామని చెప్పారు .ఆధునిక సాంకేతికతతో విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ఎంతగానో దోహదపడుతున్న రియల్ టైం ఫీడర్ మేనేజ్ మెంట్ సిస్టం , ఫాల్ట్ ప్యాసేజీ ఇండికేటర్ల ను అమలు చేయాలని ఆదేశించారు . అలాగే కొత్తగా రేయింబవళ్లు మానిటర్ చేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని చెప్పారు . ఈ కంట్రోల్ రూమ్ ద్వారా గంట గంట కు విద్యుత్ సరఫరా తీరుతెన్నులను తెలుసుకోవచ్చని అన్నారు . వినియోగదారులకు మరింత చేరువై వారికి అన్ని కొత్త సర్వీసుల మంజూరు మీ సేవ కేంద్రాలు, గ్రామాల కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.విద్యుత్ పనులు చాల వరకు పెండింగ్‌లో ఉండడం వలన వేగవంతం అవ్వడానికి కావాల్సిన గుత్తేదారులు మండలాల వారిగా ఏర్పాటు చేస్తామని తెలిపారు.వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేసి, వారి ఆదరణ చూరగొనాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.




# సాగు నీరందక ఎండుతున్న పంటలు

వాస్తవం : చిగురుమామిడి

విద్యుత్ కోతలతో పాటు మరోపక్క సాగు నీరు అందక మండలంలోని గాగిరెడ్డిపల్లె,బరిగేల పల్లె గ్రామాల పరిధిలో పంటలు ఎండిపోతున్నాయని బాధిత రైతులను పట్టించుకునే నాథుడే లేడని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ధ్వజమెత్తారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె, బరిగెలపల్లె గ్రామాల పరిధిలో పంటలను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు,పార్టీ నాయకులు వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు పరిశీలించారు.ఈ సందర్భంగా మామిడి అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు అప్పటి ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు చేసిన కోట్లాది రూపాయలను అంకెలతో,కాగితాలకే పరిమితం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.రాష్ట్రం సాధించుకున్నాక బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ రైతుల సమస్యను చూసి చలించిపోయి గౌరవెల్లి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేసి హుస్నాబాద్ లో కొంత ప్రాంతానికి సాగునీరు అందించి రైతులను ఆదుకుందన్నారు.ప్రాజెక్టు పూర్తి చేయకుండా కాంగ్రెస్ నాయకులతో కేసులు వేయించి అడ్డుకున్నారని మండిపడ్డారు.వరి ,మొక్కజొన్న పంటలకు సాగునీరందక ఎండిపోతున్నా మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.గ్రామాల్లో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు ఎండిన వరి,మొక్కజొన్న పంటలు



కనిపించడం లేదా?అని ప్రశ్నించారు.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ రైతులను దగా చేసిందన్నారు.రైతు భరోసా వేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులపాలు చేస్తుందన్నారు.ఇప్పటికైనా ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50 వేల రూపాయల నష్ట పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేసి రైతులను ఆదుకోవాలన్నారు,వెంటనే సాగునీరు అందించేలా కాలువలు పూర్తి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేష్,ఉప సర్పంచ్ వడ్లకొండ నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు మంద శ్రీనివాస్,రైతులు బరిగెల సంపత్,కూన సురేష్,పెసరి స్వామి,బరిగెల సదానందం,బరిగెల స్వామి,బరిగెల శ్రీకాంత్, పెసరి సదానందం,బరిగేల లక్ష్మణ్,అన్నవేని మల్లయ్య,బరిగెల మహేష్,బరిగెల వెంకయ్య,పెసరు నర్సయ్య,బరిగెల తిరుపతి, బరిగెల సది,బరిగెల సాయికిరణ్, కొలిపాక శ్రీను,చన్నవేని సతీష్, పెసరు కుమార్, బరిగెల రాజయ్య, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని సర్పంచ్‌కి వినతి పత్రం సమర్పించిన వడ్లకొండ రవీందర్ గౌడ్



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఎలుకలపల్లి గ్రామం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహణకు వడ్లకొండ రవీందర్ గౌడ్ గ్రామ సర్పంచ్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వడ్లకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఎల్కలపల్లి గ్రామంలో ప్రజాగ్రంథాలయం ఏర్పాటు చేయాలని వడ్లకొండ రవీందర్ గౌడ్ గ్రామ సర్పంచ్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని.ఆలాగే గ్రంథాలయం ద్వారా విద్యార్థులు, యువతకు చదువుకు అనుకూల వాతావరణం కలుగుతుందని, పఠన అలవాటు పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఖాళీ గది కేటాయించాలని కోరారు.అదేవిధంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కూడా వినతి పత్రంలో కోరారు. దీనికి స్పందించిన గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి మాట్లాడుతూ త్వరలోనే గ్రంథాలయం కు ఏర్పాటు చేస్తానని, ఈ కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్లకొండ రవీందర్ గౌడ్, గుండు లక్ష్మణ్, మేకల సంజీవ్, దొరగొల్ల విష్ణు, వంశీ, చింతపూవు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లిలో సింగరేణి...ఎస్టిపిపి ఉచిత వైద్య శిబిరం

వాస్తవం : జైపూర్

జైపూర్: సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుండి మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడీ శ్రీ సి.హెచ్. చిరంజీవి మాట్లాడుతూ ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించడం ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి శిబిరాలను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.డా. కె. పవన్ మాట్లాడుతూ శిబిరంలో సుమారు 50 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. రక్తపోటు, మధుమేహం, జ్వరం వంటి సాధారణ ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన మందులను ఉచి




తంగా పంపిణీ చేశామని చెప్పారు. అవసరమైన వారికి మరింత చికిత్స కోసం ఆసుపత్రులకు రిఫర్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సింగరేణి అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# విలియం హార్వే జయంతి



## విద్య హక్కు చట్టం దినోత్సవం

వాస్తవం : వేములవాడ

రక్త ప్రసరణ వ్యవస్థను కనుగొన్న ప్రముఖ ఆంగ్ల వైద్యులు విలియం హార్వే 448 వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం హార్వే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ...ఆధునిక శరీర ధర్మ శాస్త్ర పితామహుడు, రక్త ప్రసరణ వ్యవస్థను కనుగొన్న తొలి ప్రముఖ ఆంగ్ల వైద్యుడు విలియం హార్వే అని, గుండె రక్తాన్ని శరీరమంతటికి సరఫరా చేసే పంపుగా పనిచేస్తుందని, రక్తం వృత్తాకారంలో ప్రవహిస్తుందని నిరూపించి, గాలే వంటి ప్రాచీన సిద్ధాంతాలను తప్పని హార్వే నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్శెట్టి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే పాఠశాలలో విద్య హక్కు చట్టం ఏప్రిల్ 1 న అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎస్‌టిపిపి కార్మికుల ఆందోళన

## నల్ల బ్యాడ్జీలతో హెచ్ఎంఎస్ నిరసన కోడ్‌ల అమలు నిలిపివేయాలని డిమాండ్

వాస్తవం : జైపూర్

జైపూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఎస్‌టిపిపి)లో కార్మికులు బుధవారం ఆందోళన చేపట్టారు. హెచ్ఎంఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను కుదించేలా ఉన్నాయని ఆరోపించారు. ముఖ్యంగా కాంట్రాక్టు కార్మికులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. వేతన భద్రత, పని గంటలు, సామాజిక భద్రత వంటి అంశాల్లో ఈ కోడ్‌లు కార్మికులకు అన్యాయం చేసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం అమల్లో ఉన్న పలు కార్మిక చట్టాలను రద్దు చేసి ఈ నాలుగు కోడ్‌లను అమలు చేయడం వల్ల కార్మికుల



రక్షణ తగ్గిపోతుందని, యాజమాన్యాలకు అధిక అధికారాలు కల్పించే ప్రమాదం ఉందని విమర్శించారు. వెంటనే ఈ కోడ్‌ల అమలు రాష్ట్రంలో నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేసి, ఈ లేబర్ కోడ్‌ల అమలు చేయవద్దని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్‌టిపిపి వివిధ విభాగాలకు చెందిన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి విక్రమ్, ఉపాధ్యక్షులు సాయి కృష్ణారెడ్డి, చిప్పకుర్తి సంపత్, చారి, సంతోష్ తదితర నాయకులు పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు.

# గ్రామసభల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

## బిఆర్ఎస్ శ్రేణులకు వంటేరు ప్రతాప్ రెడ్డి పిలుపు

## హామీలు, 6 గ్యారెంటీల అమలుపై ప్రశ్నించాలని సూచన

## ప్రజాపాలన పేరిట మోసపూరిత పాలన అంటూ విమర్శలు

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

అబద్ధాల పునాదుల మీద నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరిట ప్రజలను మోసం చేసింది. రేపు జరగబోయే గ్రామసభల్లో ఆ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలి అని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. వారు సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అన్నారు. గ్రామసభల్లో ప్రజలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలి అని తెలిపారు. ఎమ్మెల్యేలు, మంత్రులను గ్రామసభలకు దూరంగా ఉంచి అధికారులతోనే సమావేశాలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ హామీలపై మండిపడుతూ వికలాంగులకు 6000 పెన్షన్, మహిళలకు నెలకు 2500,



వృద్ధులు, వితంతువులకు 4000 పెన్షన్, కళ్యాణలక్ష్మి, విద్యా ర్థినులకు స్కూటీలు అన్నీ అమలు కాకుండా మోసపూరిత హామీలుగానే మిగిలిపోయాయి అని ఆరోపించారు. రైతుల వి షయమై మాట్లాడుతూ ఎకరానికి రూ 15000, రుణమాఫీ, 24 గంటల విద్యుత్, గిట్టుబాటు ధరలు, బోనస్ హామీలు అ మలు కాలేదు అని రైతులను అన్ని విధాలుగా మోసం చేశా రు, అని అన్నారు. ఆటో డ్రైవర్లకు రూ 12 వేల సహాయం, నిరుద్యోగులకు రూ 4000 భృతి, ప్రతి సంవత్సరం ఉద్యోగా లు, విద్యాభరోసా కార్డులు, దళితులకు 12 లక్షలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవన్నీ కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలే గానీ అమలు కాలేదు అని విమర్శించారు. ప్రభుత్వ అసమర్ధ విధానాల వల్ల గ్రామాల్లో పారిశుద్ధ్యం క్షీణించింది. పంచాయ తీలకు నిధులు ఇవ్వడం లేదు. పారిశుద్ధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం దురదృష్టకరం అని మండిప డ్డారు. గ్రామాల్లోని ప్రజలు, బిఆర్ఎస్ సర్పంచులు, ప్రజాప్ర తినిధులు గ్రామసభల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నించి వైఫల్యాలను బహిర్గతం చేయాలి అని పిలుపునిచ్చారు.

# శివ్వారంలో గాలి కుంటు నివారణ టీకా కార్యక్రమం



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలం గాలి కుంటు వ్యాధి నివారణలో భాగంగా బుధవారం శివ్వారం గ్రామంలో పశువులకు టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం 265 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ అంజన్ గౌడ్ హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో సిబ్బంది శృతి, ప్రభాకర్, మహబూబ్ అలీ టీకాలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు పాల్గొని పశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంపొందించుకున్నారు. అధికారులు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని రైతులకు సూచించారు.

# అక్రమ కట్టడాలపై అధికారుల చర్యలు శూన్యం

## అనుమతులు గోరంత..కట్టడాలు కొండంత

## అధికారుల బదిలీ లే అదునుగా నిర్మాణాలు చేస్తున్న యజమానులు

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో అక్రమార్కులకు కొదువ లేదు. రియల్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా దినదినాభివృద్ధి చెందుతుంది. రోజుకో కొత్త వెంచర్ పుట్టుకొస్తున్న పరిస్థితి. మరి వాటికి అనుమతులు ఉన్నాయా..? ఉంటే వాటి పరిమితి ఎంత..? అసలు ఒక ప్లాటు కొనాలంటే దానికి ఉండవలసిన అనుమతులేంటి ఇలా అనేక సందేహాల మధ్యన సగటుజీవి సతమత మవుతున్న పరిస్థితి. ఒక వెంచర్ యజమాని మా వద్ద “ప్లాటు కొంటె మీకు బంగారం బహుమతి” గా ఇస్తామంటే, మరొక వెంచర్ యజమాని “ప్లాటు కు డబ్బు కట్టు కారు గిఫ్ట్ పట్టు” అంటూ అమాయకపు ప్రజలను మభ్యపెడుతున్న పరిస్థితి. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక స్కీమ్ ల పేర సామాన్య ప్రజల ఆశనే అలుసుగా చేసుకొని రియల్ మాఫియా పంజా విప్పుతుంది. ఇంకా కొంత మంది ప్రభుద్దులు కాస్త సందు దిరికితే చాలు ఫీటు స్థలం కోసం యుద్దాలే చేసేందుకు సిద్ధపడతారు. మరికొందరు బాటలు కబ్జా చేస్తారు. అసలు మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం ఒక ఇల్లు నిర్మాణం చేయాలంటే ఆ ప్లాటు బాటకు అనుకుని ఉంటే పూర్వపు బాటకన్నా అదనంగా రెండు ఫీట్లు ఖాళీ




గా ఉంచి నిర్మాణం చేపట్టాలి. అంతేకాకుండా.! ఏరియాను బట్టి కనీసం ఇరువై ఫీట్లకు తగ్గకుండా బాట లు ఉండాలి. రోడ్డు వెడల్పు నిబంధనల ప్రకారం ప్రధాన నిర్దేశిత దారి కనీసం 12 మీటర్లు, అంతర్గత నిర్దేశిత బాటలు కనీసం 9 మీటర్ల వెడల్పు ఉండాలి. అదిగాక.! ప్రధాన రహదారులకు లింకు కల్గిన ఇండ్ల స్థలాలకు అసలు బాట లేదన్నట్లు వ్యవహారిస్తున్నారన్నది వాస్తవం. అంతేకాకుండా సగటు భవన యజమానులు అనుమతులు తీసుకున్న ప్రకారం కొలతలు పేపర్లలో మాత్రమే కన్పిస్తాయి. నిజానికి పేపర్ లో ఉన్న కొలతలకు పొంతనలేకుండా ఉంటాయన్నది వాస్తవం. కానీ మున్సిపాలిటీలో కొన్ని చోట్ల భవన యజమానులు నిబంధనలతో మాకేంటి అన్న ధోరణిలో ఉన్నారు. అధికారులు తమ పరిధిలో కొన్ని చోట్ల కూల్చివేతలు చేసినా అదికారుల బదిలీ లు అక్రమార్కులకు వరంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గుడి నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం చేశారు. దాతలు మారుపాక లచ్చయ్య, కాదాసు నర్సయ్య, బింగి లచ్చవ్వ, కాదాసు పోచవ్వ లు గుడి నిర్మాణానికి భూమిని విరాళంగా ఇచ్చారు. ఆదర్శ హరిజన సేవా సమితి ఆధ్వర్యంలో వేద పండితులు తులసిమొగ్గ సాయికుమార్ పూజ కార్యక్రమం నిర్వహించగా వాస్తు పండితులు కత్తి తిరుపతి గుడి నిర్మాణ దిక్సూచి చేశారు. ఈ పూజ కార్యక్రమంలో హరిజన సేవా సమితి అధ్యక్షులు గద్దరాశి దేవయ్య-లక్ష్మీ దంపతులు పాల్గొనగా సర్పంచ్ సహనాజ్-సమీర్, ఉపసర్పంచ్ గంట మల్లేశం, మాజీ జడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్ వార్డ్ సభ్యులు, హరిజన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోను సన్మానించిన సర్పంచులు

వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అఫ్జల్ ను మండలంలోని సర్పంచులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అల్లి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎంపీడీవో సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పథకాల అమలు పారదర్శకంగా కొనసాగాలని కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ సర్పంచుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను



ప్రజలకు చేరవేయడంలో ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# గజ్వేల్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

## బార్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తా
## బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ సాగర్



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ కోర్టు ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ సాగర్, నూతన పాలకవర్గం సభ్యులు ఎన్నికల అధికారులు సీనియర్ న్యాయవాదుల సమక్షంలో కిరణ్ సాగర్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన న్యాయవాదులు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ సాగర్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న న్యాయవాద మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, గజ్వేల్ బార్ అసోసియేషన్ గౌరవాన్ని మరింత పెంచడానికి, బార్ అసోసియేషన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, న్యాయవాదుల సమిష్టి కృషితో, న్యాయ వాదుల సంక్షేమానికి ఎల్లవేళలా ముందుంటామని, కోర్టులో త్వరితగతిన న్యాయం చేకూరే విధంగా అందరితో సమన్వయంతో పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేష్ చారి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, సహాయ కార్యదర్శి ఉమారాణి, కోశాధికారి అశోక్, క్రీడలు, లైబ్రరీ అబ్దుల్ గఫార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ, పరమేశ్వర్, అనూష, అంజలి, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం



వాస్తవం : గంభిరావుపేట

గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తన పుస్తకంలో సమర్పించిన మార్గదర్శకాలు, పనితీరు దృక్పథం ప్రకారం ఆర్ బి ఐ ని రూపొందించారు. "రూపాయి సమస్య – దాని మూలం వాటి పరిష్కారం" అనే శీర్షికతో ఉన్న ఆ పుస్తకాన్ని హిల్టన్ యంగ్ కమిషన్‌కు సమర్పించారు. హిల్టన్–యంగ్ కమిషన్ అని కూడా పిలువబడే 1926 నాటి భారత కరెన్సీ, ఆర్థిక వ్యవహారాల రాయల్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా ఈ బ్యాంకును ఏర్పాటు చేశారు. డాక్టర్ అంబేద్కర్ యొక్క అవిశ్రాంత కృషి ఫలితంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించింది. ఆర్థిక శాస్త్ర మాంత్రికుడు, మానవ హక్కుల సమరయోధుడు ఆయనకు ఈ రోజున మన హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాము. ఆయన ఆదార్శనికతే నేటి ఆధునిక భారతదేశానికి రూపునిచ్చింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగదండి స్వామి, జిల్లా కోకన్వీనర్ ఏడబోయిన రాజు, బండ రమేష్ పాల్గొన్నారు.

# మాచినపల్లి నుంచి కొండగట్టుకు హనుమాన్ భక్తుల పాదయాత్ర



వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలం మాచినపల్లి సీతారాంపల్లి అభయాంజనేయ స్వామి దేవాలయం నుంచి కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం వరకు హనుమాన్ భక్తులు ఘనంగా పాదయాత్ర నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పాదయాత్ర భక్తి శ్రద్ధలతో, నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ యాత్రలో గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై శ్రీరాం", "జై హనుమాన్" నినాదాలతో మారుమోగించారు. మార్గమంతా భక్తి పారవశ్యం నిండుకుని, నియమ నిష్ఠలతో ముందుకు సాగిన భక్తులు చివరకు కొండగట్టు చేరుకుని శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజల శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం కోసం ఈ పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఆంజనేయ స్వామివారి ఆశీస్సులతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్వామి కృపతోనే తాను రెండవసారి సర్పంచ్‌గా గెలుపొందినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా యువతలో భక్తి భావాన్ని పెంచుతాయని అన్నారు. ఈ పాదయాత్రలో కొండల్, మహేష్, వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభలను విజయవంతం చేయండి



మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్

వాస్తవం : హుస్నాబాద్

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం పట్టణంలోని 20 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించబడతాయని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్ అన్నారు. ఈ వార్డు సభలలో ప్రభుత్వ పథకాలైన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్ష్మి, చేయూత, వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి మొదలైన పథకాల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో లబ్ధిదారుల యొక్క అభిప్రాయాలు, సలహాలు స్వీకరించబడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా వార్డులలో అభివృద్ధి చేసిన పనుల గురించి చేయబోయే పనుల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. వార్డులలో ఉన్న సమస్యలు వాటి పరిష్కారానికై కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవడం, వివిధ పథకాల యొక్క లబ్ధిదారుల జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ వార్డు సభలు సంబంధిత కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని ఇందులో జిల్లా కలెక్టర్ చే నియమించబడిన నోడల్ ఆఫీసర్, వార్డు ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్స్, లైన్ డిపార్ట్మెంట్ పాల్గొంటారని తెలియజేశారు. కావున ప్రజలు తమ తమ వార్డులో జరుగుతున్న వార్డు సభలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఖజానాకు రికార్డ్ కిక్కు

ఆదాయంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సరికొత్త రికార్డు సృష్టించింది. శాఖ చరిత్రలోనే తొలిసారిగా ఆదాయం రూ.44,000 కోట్ల మార్కు దాటింది.

## తొలిసారిగా 44 వేల కోట్లు దాటిన ఎక్సైజ్ శాఖ ఆదాయం

- 2025-26లో రూ.40,209 కోట్ల మద్యం అమ్మకాలు
- తగ్గిన బీరు సేల్స్.. పెరిగిన లిక్కర్ ఘాటు
- డిసెంబరులో అత్యధికంగా రూ.5,051 కోట్ల విక్రయాలు



**రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ ఆదాయం 2025-26 సంవత్సరంలో రూ.40,209 కోట్లకు పెరిగింది. తెలంగాణ ఏర్పడిన అనంతరం తొలిసారిగా రూ. 40 వేల కోట్ల ఆదాయానికి చేరుకోవడం రికార్డుగా చెప్పుకోవచ్చు. 2018-19 అర్థిక సంవత్సరంలో ఎక్సైజ్‌శాఖకు రూ.20,859 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఆదాయం ఏడు సంవత్సరాల్లో 2025'26 నాటికి రూ. 40.209 కోట్లకు చేరుకుంది. 2024-25 అర్థిక సంవత్సరంలో రూ.37,487 కోట్ల ఆదాయం మద్యం అమ్మకాల ద్వారా రాగా, 2025-26లో గత సంవత్సరంతో పోలిస్తే రూ.2722 కోట్ల మద్యం అమ్మకాలు అదనంగా పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 7 శాతంగా మద్యం అమ్మకాలు పెరిగాయి.**

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ ఆదాయం 2025-26 సంవత్సరంలో రూ.40,209 కోట్లకు పెరిగింది. తెలంగాణ ఏర్పడిన అనంతరం తొలిసారిగా రూ. 40 వేల కోట్ల ఆదాయానికి చేరుకోవడం రికార్డుగా చెప్పుకోవచ్చు. 2018-19 అర్థిక సంవత్సరంలో ఎక్సైజ్‌శాఖకు రూ.20,859 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఆదాయం ఏడు సంవత్సరాల్లో 2025'26 నాటికి రూ. 40.209 కోట్లకు చేరుకుంది. 2024-25 అర్థిక సంవత్సరంలో రూ.37,487 కోట్ల ఆదాయం మద్యం అమ్మకాల ద్వారా రాగా, 2025-26లో గత సంవత్సరంతో పోలిస్తే రూ.2722 కోట్ల మద్యం అమ్మకాలు అదనంగా పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 7 శాతంగా మద్యం అమ్మకాలు పెరిగాయి. 2025-26 అర్థిక సంవత్సరంలో 382.91లక్షల కేసుల లిక్కర్, 387.34 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. 2025-26 అర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సెల్స్ పెరుగగా, బీరు అమ్మకాలు 9 శాతంగా తగ్గాయి. 2024-25 అర్థిక సంవత్సరంలో 372.25 లక్షల కేసుల లిక్కర్, 536.13 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరం తో పోలిస్తే బీరు అమ్మకాలు తగ్గాయి, లిక్కర్ అమ్మకాలు కొద్దిపాటిగా పెరిగాయి. 2025-26 అర్థిక సంవత్సరంలో నెలవారీగా మద్యం అమ్మకాలు ఎలా ఉన్నాయి. ఏప్రిల్‌లో రూ.3272 కోట్లు, మేలో రూ.3561 కోట్లు, జూన్‌లో రూ. 3273, జూలైలో రూ.3320 కోట్లు, ఆగస్టులో రూ. 3082 కోట్లు సెప్టెంబరులో రూ.3048 కోట్లు, ఆక్టోబర్‌లో రూ.2709 కోట్లు నవంబర్‌లో రూ.2868 కోట్లు , డిసెంబరులో రూ.5,051 కోట్లు, 2026 జనవరిలో రూ.3325 కోట్లు, ఫిబ్రవరి రూ.3208 కోట్లు, మార్చి 31 రూ.3486 కోట్లు మొత్తంగా రూ. 40,209 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఎక్సైజ్‌శాఖకు 2620 ఏ -4 మద్యం షాపుల ద్వారా సంవత్సరానికి రెంటల్ ఫీజ్ ద్వారా రూ. 1771 కోట్ల ఆదాయం సమకూరింది. 1214 బార్ల ద్వారా రూ. 549 కోట్ల ఆదాయం వస్తుంది. 2025-26 అర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ శాఖకు 95,628 దరఖాస్తుల ద్వారా రూ. 2869 కోట్ల ఆదాయం అదనంగా వచ్చింది.

వాస్తవం



## పోతే పోనీ..జనం ప్రాణాలే కదా?

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కల్తీ దందాలపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపడం నిజంగా అభినందనీయం.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీరాయుళ్ల ఆటలను అరికట్టి కటకటాలపాలు చేసి ప్రజల ప్రాణాలకు భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి.అయితే ఈ ఊపు మూన్నాళ్ల ముచ్చట కారాదనే అభిప్రాయం సర్వత్రా ఉంది.

# అదుపులేని కల్తీ

## ప్రాణం పోవుడు గ్యారెంటీ

## •కుళ్లిన మాంసం..చెడిన అల్లం

## •నిన్నటి బిర్యానీ..మొన్నటి సాంబార్

ఏ హెూటల్ చూసినా ఏమున్నది అపరిశుభ్ర రాజ్యమే
రాజధాని నుంచి రామగుండం వరకూ అదే మాయ
భోజనశాలలా? అనారోగ్యశాలలా? ఆకలని తింటే..అంతే
బస్టాండ్‌లు..రైల్వేస్టేషన్లు..దేవాలయాల ప్రాంతాల్లో దారుణం
పట్టింపులేని అధికారులు..అసలు ఆహార తనిఖీల శాఖ ఉన్నదా?
రాజధాని నగరంలో కల్తీ దందాలపై రేవంత్ సర్కార్ కొరడా
మంచి ఫలితాలిస్తున్న ప్రభుత్వ నిర్ణయం..భేషంటున్న జనం
ఒక్క రాజధాని ప్రాంతంలోని జనాల ఆరోగ్యానికే భరోసానా?
మిగతా జనాలు ఏం పాపం చేసింద్రు? వారివి ప్రాణాలు కావా?
రాష్ట్రవ్యాప్తంగా కల్తీరాయుళ్లపై ఉక్కుపాదం మోపితేనే జనం బతికేది
సీఎం రేవంత్ రెడ్డి సార్..జర చూడండి..

**రాజధాని హైదరాబాద్ నగరంలో హైచ్-ఫాస్ట్, జీహెచ్ఎంసీ అధికారులు , టాస్క్ ఫోర్స్ పోలీసులు కలిసికట్టుగా తనిఖీలు చేస్తుండటంలో అనేక కల్తీ బాగోతాలు బయట గపడుతున్నాయి.నకిలీ అల్లం ,ఉస్మానియా బిస్కెట్లు,కుళ్లిన మాంసం నిల్వల బండారాలన్నీ బయటపడుతున్నాయి.తాజాగా కుళ్లిన మాంసం నిల్వ ఉంచిన ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.**





వాస్తవం:హైదరాబాద్:

రాజధాని హైదరాబాద్ నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీరాయుళ్ల భరతం పడుతున్నారు. ఆహార పదార్థాల కల్తీలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలనే చేపడుతోంది. హెచ్-ఫాస్ట్, జీహెచ్ఎంసీ అధికారులు , టాస్క్ ఫోర్స్ పోలీసులు కలిసికట్టుగా తనిఖీలు చేస్తుండటంలో అనేక కల్తీ బాగోతాలు బయటపడుతున్నాయి.నకిలీ అల్లం ,ఉస్మానియా బిస్కెట్లు,కుళ్లిన మాంసం నిల్వల బండారాలన్నీ బయటపడుతున్నాయి.తాజాగా కుళ్లిన మాంసం నిల్వ ఉంచిన ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గోల్కొండ టాస్క్ ఫోర్స్, హెచ్-ఫాస్ట్, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళ్‌హాట్‌లోని గోదాములపై దాడులు నిర్వహించగా, నిల్వఉంచిన భారీ మొత్తంలో ఈ కుళ్లిన మాంసం బయటపడింది.ఈ దందా వెనుక అఫ్రోజ్ అనే వ్యక్తి కీలలక సూత్రదారిగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకలను తక్కువ ధరకు తెప్పించి, ఇక్కడ నిల్వచేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కుళ్లిన మాంసాన్ని నగరంలోని వివిధ హోటళ్లు, బిర్యానీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అఫ్రోజ్‌తో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.ఈ ఘటనలో సదరు గోదాములను సీజ్ చేసిన అధికారులు.. నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నగరంలో వరుసగా బయటపడుతున్న ఇలాంటి కల్తీ దందాల పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయట ఆహారం తినేటప్పుడు, మాంసం కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

### రాజధాని సంగతి సరే.. మిగతా చోట్ల మాటేంటి?

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కల్తీ దందాలపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపడం నిజంగా అభినందనీయం.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీరాయుళ్ల ఆటలను అరికట్టి కటకటాలపాలు చేసి ప్రజల ప్రాణాలకు భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి.అయితే ఈ ఊపు మూన్నాళ్ల ముచ్చట కారాదనే అభిప్రాయం సర్వత్రా ఉంది.ఏదో నాలుగురోజులు హడావిడి చేసి పబ్లిసిటీ చేసుకుని హడావిడి చేస్తే సరిపోదు.ఈ మహా కార్యక్రమాన్ని నిత్యం అత్యంత పకడ్బందీగా చేపట్టి కల్తీ దందాలపై ఉక్కుపాదం మోపినప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది.కల్తీ ఆహారపదార్థాలతోపాటు ఇతర సరుకులను కల్తీ చేసే ముఠాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది.ఇందుకు సంబంధించిన చట్టాలకు పదును ఉండేలా సవరణలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అదేవిధంగా కల్తీల చరిత్ర ఒక్క రాజధానికే పరిమితం కాలేదు. ఇందులేదు.. అందులేదు...అన్నింటా..అన్నిచోట్లా కల్తీల రాజ్యం నడుస్తోంది.ప్రతీ వస్తువు కల్తీగానే ఉంటోంది.తినే ఇడ్లీల నుంచి తాగే పానీయాల దాకా ప్రతీది కల్తీమయమే.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌తో పాటు జిల్లాలు,మండలాల్లోని హెూటల్స్‌తోపాటు రెస్టారెంట్లు,టిపిన్‌సెంటర్లు,బిర్యానీ హౌజ్‌ల్లో మెజార్టీ వాటిల్లో ఆహారం అంతా కల్తీమయమే.వాడే నూనెల దగ్గర నుంచి మాంసం దాకా కల్తీమయమే.తక్కువ రేటుకు వచ్చే పదార్థాలను వినియోగించి వినియోగదారుల నుంచి అధిక రేట్లను దండుకుంటూ ప్రజల ప్రాణాలకు లెక్కేలేకుండా చేస్తున్న కల్తీ రాయుళ్ల మాఫియాను అరికట్టే అధికారులు చేష్టలుడిగిపోయారు.జిల్లా కేంద్రాల్లో ఉండే బస్టాండ్లు,రైల్వేస్టేషన్లలో ఉండే క్యాంటీన్లు,టిఫిన్ సెంటర్లతోపాటు ఇతర తినుబండారాల శాలల్లో పరిస్థితి దారుణంగా ఉంది.అపరిశుభ్రవాతావరంతోపాటు అధిక ధరలతో ఇష్టారాజ్యం నడుస్తోంది.ఇదంతా అధికారలకు తెలిసే నడవడం గమనార్హం. అదేవిధంగా దేవస్థాన ప్రాంతాల్లో నిర్వహించే తినుబండారాల శాలల్లో పరిస్థితి ఇలానే ఉంటుంది. అక్కడి నిర్వాకులకు డబ్బు సంపాదనే ధ్యేయంగా ఉంది.పరిశుభ్రత,నాణ్యమైన వస్తువుల వాడకం అనేది మచ్చుకు కన్పించదు.ప్రజల అవసరాలను ఉపయోగించుకుని ఇష్టారీతిన నిర్వహిస్తున్న భోజనశాలలు,అల్పాహార శాలలతో పాటు బిర్యానీ సెంటర్లు,పాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఉన్నది అపరిశుభ్ర రాజ్యమే.పట్టించుకోవాల్సిన అధికారులకు, సంబంధిత శాఖలకు చీమకుట్టిన ట్లుగా ఉండకపోవడానికి అందుతున్న మామూళ్లేన నేది బహిరంగం రహస్యం.ఇక బస్టాండ్లు,రైల్వే స్టేషన్లలో ఎంఆర్‌పీ ధరలకన్నా అధిక ధరలకు విక్రయించరాదనే నిబంధన పేరుకు మాత్రమే. అక్కడా అమ్మే వస్తువుల నుంచి తినే తినుబండారాల దాకా అంతా అక్రమమే..అధిక ధరలమయమే.ఎక్కడ చూసినా అపరిశుభ్రతే.మరుగుదొడ్ల కన్నా హీనంగా అక్కడి అల్పాహార శాలలు,భోజన శాలలు ఉంటాయి.అయినా అధికారులకు మామూళ్ల మత్తు వీడదు.ఇదంతా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమే.ఇప్పుడు రాజధాని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న చిన్నపాటి తనిఖీల్లోనే రోజుకో కల్తీ బాగోతం బయటపడుతుంటే అదే రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో తనిఖీలు చేస్తే ఓ కల్తీ చరిత్రల గ్రంథమే బయటపడుతుంది. మరి ఆ సాహసం చేసే ధైర్యం ఇంతవరకూ ఏ ప్రభుత్వం చేయలేదు.ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో మొదలుపెట్టిన ఈ గొప్ప కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చిత్తశుద్ధితో చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆ దిశగా ఆలోచించనప్పుడు ఎన్ని ఆసుపత్రులు నెలకొల్పినా ప్రజల ప్రాణాలక గ్యారెంటీ లేదు.ఎందుకంటే ఈ కల్తీల ఆహారపదార్థాలతో గాల్లో కలుస్తున్న ప్రాణాలకు లెక్కే లేదు.ఈ విషయంలో ప్రజల్లో కూడా చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.బస్టాండ్లు,రైల్వే స్టేషన్లలో అధిక ధరలకు విక్రయించే వ్యాపారులపై,కల్తీ ఆహార పదార్థాలను అమ్మే తినుబండారాల శాలలపై వెంటనే సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అదేవిధంగా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలపై అధికారులు చిత్తశుద్ధితో తనిఖీలు నిర్వహించాలి.అపరిశుభ్ర వాతావరణంలో నిర్వహిస్తున్న హెూటళ్లు,బిర్యాని సెంటర్లతోపాటు ఇతర భోజనశాలలపై వాటి లైసెన్సులను రద్దు చేసి నిర్వాహకులపై కఠిన శిక్షలను అమలయ్యేలా చూడాలి.అదేవిధంగా నకిలీ నూనెల నుంచి కుళ్లిన మాంసంతోపాటు ఇతర ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్న ముఠాల ఆటకట్టించాలి.అప్పుడే పరిస్థితిలో మార్పు వస్తుంది.ఈ కార్యక్రమం ఏదో తూతూ మంత్రంగా ప్రచార ఆర్భాటంగా కాకుండా ఓ పటిష్టమైన యంత్రాంగంతో అనుదినం ముమ్మర తనిఖీలు,గట్టి చర్యలు చేపట్టినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.కోట్లాదిమంది ప్రజల ప్రాణాలకు భరోసా దొరుకుతుంది.మరి ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సిటీలో కుళ్లిన మాంసం దందా

**బిర్యానీ హోటళ్లు, శుభకార్యాలకు సరఫరా**
**మంగళ్‌హాట్‌లో 1000 కిలోల పాడైన మటన్ సీజ్**
**ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు చనిపోయిన మేకలు, గొర్రెల కొనుగోలు**
**ప్రధాన నిందితుడితో సహా నలుగురు అరెస్టు**
**కల్తీ అమ్మకాలు సహించం**
**సీపీ సజ్జనార్ హెచ్చరిక**
**వ్యాపారులతో సమావేశం**

**హైదరాబాద్ :** హైదరాబాద్ సిటీలో భారీ ఆహార కల్తీ దందా బట్టబయలైంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మాంసం మాఫియా గుట్టును బుధవారం పోలీసులు రట్టు చేశారు. మంగళహాట్ కేంద్రంగా సాగుతున్న ఈ దందాను గోల్కొండ జోన్ టాస్క్‌ఫోర్స్, హెచ్‌ఫాస్ట్, జీహెచ్ఎంసీ టీం సంయుక్తంగా నిర్వహించిన మెరుపుదాడుల్లో వెలుగులోకి తెచ్చారు. విశ్వసనీయ సమాచారంతో రంగంలోకి దిగిన అధికారులు మంగళ్‌హాట్ కిస్తీచమన్ ప్రాంతంలో ఓ దుకాణంపై దాడులు చేసి అక్కడ చూసిన దృశ్యాలకు షాక్ అయ్యారు. రెండు భారీ గోదాముల్లో నిల్వ ఉంచిన సుమారు 1000 కిలోల కుళ్లిపోయిన మేక, గొర్రె మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ దందా వెనక ఉన్న సూత్రధారి అఫ్రోజ్ అనీ, ఇతను జమ్మూకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకలు, గొర్రెలను తక్కువ ధరకు తెప్పిస్తున్నట్లు మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపారు. కనీసం స్టోరేజ్ లైసెన్స్ కూడా లేకుండా అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో ఈ మాంసాన్ని నిల్వ చేస్తూ డీప్ ఫ్రీజర్‌లో నిల్వ ఉంచి రసాయనాలతో తాజాగా మార్చి నగరంలో పలు శుభకార్యాలు, అనేక రెస్టారెంట్లు, బిర్యానీ హోటళ్లకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోగా..కీలక నిందితుడు అఫ్రోజ్ ఇందులో ఉన్నాడు.గతనెల 12న అఫ్రోజ్‌కు సంబంధించిన ఏటూ జడ్ అండ్ గోట్ అఫల్స్ దుకాణంలో 300 కేజీ మేక, గొర్రెల విడిభాగాలు,



పెద్ద ఎత్తున మాంసం నిల్వలు దొరికాయి. అప్పట్లో అఫ్రోజ్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా, అతడు మళ్లీ బయటకు వచ్చి అదే దందా నడుపుతున్నట్లు పోలీసులు చెప్పారు. అఫ్రోజ్ మారకుండా అదే కల్తీ దందా కొనసాగించడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం మరోసారి ఆయన గోదాములపై రైడ్ చేయడంతో మొత్తం బండారం బయటపడింది. ఒకసారి అరెస్టయిన వ్యక్తి విడుదలైన తర్వాత మళ్లీ అదే దందా కొనసాగించడంపై పోలీసులు ఆశ్చర్యపోతున్నారు.అమర్‌నగర్‌కు చెందిన అఫ్రోజ్ తన దుకాణంలో కుళ్లిపోయిన గొర్రె, మేక మాంసం అమ్ముతున్నారు. ఆహారప్రియుల అవసరమే అదనుగా చాలామంది వ్యాపారులు కుళ్లిన మాంసాన్ని విక్రయించి ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. హైదరాబాద్ ఫుడ్ సేఫ్టీ చరిత్రలోనే ఇది పెద్ద జాయింట్ ఆపరేషన్‌గా నిలిచింది.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఇలాంటి వ్యాపారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. మాంసం కొనేముందు వినియోగదారులు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఘటనలో సదరు గోదాములను సీజ్ చేసిన అధికారులు నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. నిందితులపై కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

## వ్యాపారస్తులతో సీపీ సమావేశం..

బుధవారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వివిధ రకాల వ్యాపారస్తులతో సమావేశమయ్యారు. కల్తీపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున కల్తీలు జరగడం వల్ల నగర ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతున్నదని, వెంటనే కల్తీ చేయడం ఆపేయాలని, కల్తీ వస్తువులు అమ్మకూడదని చెప్పారు. సమావేశానికి సుమారు 2వందల మంది హాజరుకాగా, కల్తీ లేకుండా వస్తువులు అమ్మాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా కల్తీ చేసినట్లు సమాచారం వచ్చినా, వారి దగ్గర కల్తీ వస్తువులు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.



**నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వివిధ రకాల వ్యాపారస్తులతో సమావేశమయ్యారు. కల్తీపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున కల్తీలు జరగడం వల్ల నగర ప్రజల ఆరోగ్యానికి హాని కలుగు తున్నదని, వెంటనే కల్తీ చేయడం ఆపేయాలని, కల్తీ వస్తువులు అమ్మకూడదని చెప్పారు.**